రాగం : తాళం : గానం :
రచన : ద్విభాష్యం శ్రీలక్ష్మీవందనం సంగీతం : కె. రామాచారి

# 105. సుమం

ప ॥ సుమం ప్రతిసుమం విరిసే సుమం సుమధురం, సుందరం సు.. మధురం
మనం మనమనం కలిసే క్షణం కలవరం, కలవరం కల..వరం ॥ సుమం ॥

చ ॥ 1 కొత్త చిగురులు కొమ్మకిచ్చిన వరం ప్రతిసుమం
హాయిపాటల కోయిలమ్మల గళం సుమనోహరం
వీనులకు విందైన నీ ప్రతిస్వరం సుస్వరం
నీవు నాలో నిండిపోతే మనం మధువనం, మధువనం ॥ సుమం ॥

చ ॥ 2 బాలభానుని లేతకిరణం భువిని చేరిన ఉదయం శుభోదయం
జవరాలి అందెలు ఘల్లు, ఘల్లు మంటే ప్రియం, ప్రియం సుప్రియం
ప్రియుని మనములో సఖియ నిలచిన ప్రతిప్రభాతం సుప్రభాతం
నీవు నాతో కలిపే ప్రతిపదం, ప్రతిపదం ప్రణయాంకురం ॥ సుమం ॥